క్లుప్తంగా

పనుల్లో నాణ్యత పాటించాలి

మొగల్తూరు: జల్‌జీవన్ మిషన్ నిధులతో చేపట్టిన పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని వైఎస్సార్ సీపీ నాయకులు సూచించారు. మొగల్తూరు గ్రామంలో ఇంటింటికి పైప్‌లైన్, కుళాయిలు ఏర్పాటు చేసేందుకు జల్‌జీవన్ మిషన్ నిధులు మంజూరయ్యాయి. నాగదేవత కాలనీలో చేస్తున్న పనులను శనివారం పార్టీ నాయకులు పరిశీలించి తగు సూచనలు అందచేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోణం నర్సింహరావు, పడవల సత్యనారాయణ, లోకం నాని పాల్గొన్నారు.

నిత్యావసరాల అందజేత



ఆచంట వేమవరంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న నాయకులు

పెనుగొండ: ఆచంట వేమవరంలో అగ్ని ప్రమాదంతో నిరాశ్రయులైన పెచ్చెట్టి సత్యనారాయణ కుటుంబాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు, పలువురు సర్పంచ్‌లు పరామర్శించి బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారాం, ఆచంట వేమవరం సర్పంచ్ జక్కంశెట్టి చంటి, ఇంచార్జి తహసీల్దారు రాజ్యలక్ష్మీ, వైఎస్సార్ సీపీ నాయకులు పోశెట్టి లీలా సుబ్బారావు, సదమల్ల తాతాబ్బాయి, వడ్లపాటి అంబేడ్కర్, కొవ్వల సురేష్, వీఆర్వో రత్నకుమారిలు పాల్గొన్నారు.

నన్నేటి ఆనందం సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో

బాధితుడు పెచ్చెట్టి సత్యనారాయన కుటుంబానికి నన్నేటి ఆనందం సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సంస్థ చైర్మన్ నన్నేటి పుష్పరాజ్ బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు

పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో..

పాలకొల్లు సెంట్రల్: బీఆర్‌ఎంవీఎం ఉన్నత పాఠశాల 1981 బ్యాచ్ విద్యార్థులు శనివారం ఓ నిరుపేద కుటుంబానికి నిత్యావసరాలు అందించారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వట్టం గణేశ్వరరావు మాట్లాడుతూ తాము 2003లో సంఘాన్ని ఏర్పాటు చేశామని అప్పటి నుంచి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆదివారం పేరుపాలెంలోని ఓ ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో సంఘ సెక్రటరీ కేవీ సాంబశివరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతి అందజేత



నగదు బహుమతి అందించిన విద్యార్థులతో దాత, ఉపాధ్యాయులు

పాలకొల్లు అర్బన్: మండలంలోని వెలివెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2021, 2022 సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు శనివారం దాత గాదె సుబ్బారావు నగదు పారితోషికం అందజేశారు. 2021లో ప్రథమ స్థానంలో నిలిచిన చొప్పల సువార్తకు రూ.1000, ద్వితీయ బహుమతి పొందిన పోతుమూడి సంతోషకు రూ.500, అలాగే 2022లో ప్రథమస్థానంలో నిలిచిన మన్నే చంద్రశేఖర్‌కు రూ.1000, ద్వితీయ స్థానం పొందిన మట్టా ఝాన్సీకి రూ.500 నగదు పారితోషికం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం బి శ్రీరామమూర్తి, పీఎంసీ చైర్మన్ తోట గంగాజ్యోతి పాల్గొన్నారు.

31న డీఎన్నార్ కళాశాలలో జాబ్ మేళా

పాలకొల్లు సెంట్రల్: స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ నెల 31న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి శనివారం విలేకరులకు తెలిపారు. జేకేసీ, వికాస సంయుక్త ఆధ్వర్యంలో ఈ జాబ్‌మేళా నిర్వహిస్తారన్నారు. ఈ మేళాలో కాగ్నిజెంట్, నీట్, ఐసిఐసిఐ బ్యాంక్, మెడ్‌ప్లస్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, హ్యూందాయ్, మోబిస్, ఎస్‌వీహెచ్ కంపెనీలు పాల్గొంటాయన్నారు. ఏదైనా డిగ్రీ, ఇంటర్ అర్హత కలిగిన 18–35 సంవత్సరాలు వయస్సు కలిగిన వారు అర్హులన్నారు. ఈ జాబ్‌మేళాలో పాల్గొనే వారు విద్యార్హత పత్రాలతో పాటు ఆధార్ కార్డు, బయోడేటాతో హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాలకు 94418 66246 ఫోన్ చేయాలని సూచించారు.

కొబ్బరి చెట్ల ఫలసాయం పొందేందుకు వేలం

మొగల్తూరు: స్థానిక పెన్మెత్స రంగరాజు ఉన్నత పాఠశాలలోని కొబ్బరి చెట్ల నుండి ఏడాది పాటు ఫలసాయం పొందేందుకు శనివారం వేలం పాట నిర్వహించారు. గ్రామానికి చెందిన వడ్లమూడి శ్రీనివాసరావు రూ17,100 పాట దక్కించుకున్నట్లు ప్రధానోపాధ్యాయులు ఎస్‌వి మూర్తి రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ బర్రి వెంకన్న, ఉపాధ్యాయులు రామరాజు, బి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథసప్తమి వేడుకలు

పాలకొల్లు సెంట్రల్: రథసప్తమి పర్వదినం సందర్భంగా స్థానిక శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో సూర్యనారాయణమూర్తికి భక్తులు అభిషేకాలు, అర్చనలు చేశారు. అలాగే స్థానిక కెనాల్ రోడ్డు దాసోహాంజనేయ స్వామి ఆలయంలో వేంకటేశ్వరస్వామిని సూర్యభగవానుడిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక కోడిగట్టు సర్వోదయపురంలో కొలువై ఉన్న శ్రీ సూర్యనారాయణ స్వామి వారి ఆలయంలో వేకువజాము నుంచి స్వామివారికి అభిషేకాలు చేశారు. అనంతరం 11:56 గంటలకు కేవీ కృష్ణవర్మ, గీతాసౌమ్య దంపతులతో శ్రీ సంజ్ఞ పద్మిని ఛాయ ఉషా సమేత శ్రీ సూర్యనారాయణస్వామివారి దివ్య కల్యాణం అత్యంత వైభవంగా జరిపించారు. భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక యడ్లబజారు సెంటర్‌లో కొలువై ఉన్న శ్రీ పంచముఖ అంజనేయస్వామి ఆలయంలో స్వామి వారికి సామూహిక సహస్రనామార్చనలు అత్యంత వైభవంగా నిర్వహించారు. రాత్రి శ్రీ సీతారాముల కల్యాణం అంగరంగవైభవంగా జరిపించారు. స్థానిక చినగోపురం శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో స్వామివారిని సూర్యప్రభ వాహనంపై గ్రామోత్సవం చేశారు. స్థానిక చినకూరగాయల మార్కెట్‌లో కొలువై ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయాలు ట్రస్ట్‌బోర్డు సభ్యులు, ఆలయ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటుచేశారు.



సూర్యనారాయణస్వామి ఆలయంలో పోటెత్తిన భక్తజనం



సూర్యనారాయణమూర్తి అలంకరణలో వేంకటేశ్వరస్వామి

నరసాపురంలో..

నరసాపురం రూరల్: రథ సప్తమిని పురస్కరించుకుని పలు ఆలయాలు కిటకిటలాడాయి. సూర్యనారాయణమూర్తిని పూజించేందుకు భక్తులు వేకువజామునే వశిష్ట నదీ స్నానాలు ఆచరించారు. రేగు పండ్లు, జిల్లేడు ఆకు శిరస్సున ధరించి నదీ స్నానాన్ని ఆచరించారు. అనంతరం ఆవు పాలను పిడకలతో చేసిన పొయ్యిపై ఉంచి పాయసాన్ని తయారుచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఈ తరహాలో పూజలు నిర్వహించారు. దీర్ఘకాలిక రోగాలు, చర్మ రోగాలు తదితర సమస్యలు రూపుమాపాలంటే సూర్య నమస్కారాలు, ఆదిత్య స్తోత్రం పఠిస్తే మంచిదని పలువురు పండితులు వివరించారు. వైఎస్ పాలెంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మేళ తాళాలతో స్వామి వారి ఊరేగింపును అత్యంత ఘనంగా నిర్వహించారు. వైఎస్ బాబులు, కూనపరెడ్డి చంటి, హరి తదితరులు, అర్చకుడు రమణాచార్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

జుత్తిగలో

పెనుమంట్ర: మండలంలోని జుత్తిగలో ఉన్న శ్రీఉమావాసుకి రవిసోమేశ్వర స్వామివారి ఆలయ ఆవరణలో ఉన్న శ్రీసూర్యనారాయణమూర్తికి రథసప్తమి పురస్కరించుకుని శనివారం కల్యాణం నిర్వహించారు. ముందుగా క్షీరాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారిని రజితకవచంతో అలంకరించి, ఉత్సవ విగ్రహాలకు కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కె.రామకృష్ణగణేష్‌శర్మ, టీటీడీ వేదపండితులు వేమూరి ఫణీంద్రశర్మ, సర్పంచ్ తమనంపూడి వీర్రెడ్డి, ట్రస్టు బోర్డు సభ్యులు విశ్వనాథం సోమిరెడ్డి, రేవతి, స్వాతి పాల్గొన్నారు.



పంచముఖ ఆంజనేయస్వామి పూజల్లో పాల్గొన్న భక్తులు



యర్రంశెట్టివారిపాలెంలో గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



సూర్యప్రభ వాహనంపై ఊరేగుతున్న అష్టభుజ లక్ష్మీనారాయణస్వామి

వేములదీవి వెంకన్నకు ప్రత్యేక పూజలు



ప్రత్యేకాలంకరణలో వేంకటేశ్వరస్వామి

నరసాపురం రూరల్: మండలంలోని వేములదీవి పడమర పంచాయతీ కాపులకొడప గ్రామంలో వేంచేసి ఉన్న వేంకటేశ్వరస్వామి వారికి శనివారం ప్రత్యేక అలంకరణ చేశారు. రథసప్తమిని నేపథ్యంలో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ అర్చకులు శ్రీమాన్ పెద్దింటి అరుణ్‌కుమారాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు.

విద్యుత్ రెవెన్యూ కార్యాలయం మార్పు

నరసాపురం: పట్టణంలోని కుండల బజార్ వద్ద కొనసాగుతున్న నరసాపురం డివిజన్ విద్యుత్ ఉప రెవెన్యూ కార్యాలయాన్ని ఈ నెల 30 నుంచి రాయిపేట విద్యుత్ సబ్ స్టేషన్ వద్దకు మారుస్తున్నట్టు నరసాపురం ఎలక్ట్రికల్ ఈఈ బళ్ల సురేష్ చెప్పారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇకపై విద్యుత్ బిల్లుల చెల్లింపులు, విద్యుత్ బిల్లుల సమస్యలపై సంప్రదించే వారు కార్యాలయం మార్పు అంశాన్ని గుర్తించాలని చెప్పారు. నరసాపురం ఎలక్ట్రికల్ డివిజన్ పరిధిలోని నరసాపురం, మొగల్తూరు, యలమంచిలి మండల విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గుర్తించాలని కోరారు.

కోడి పందేల శిబిరంపై దాడి

యలమంచిలి: మండలంలోని నేరేడుమిల్లిలో ఆక్వా చెరువుల వద్ద కోడి పందాలు వేస్తున్నారనే సమాచారంతో ఎస్సై జాజుల విజయ్ నాగ ప్రసాద్ శనివారం తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ దాడిలో ఎనిమిది మందిని అదుపులోనికి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.7400 నగదు, రెండు కోళ్లు, మూడు కోడి కత్తులు, ఎనిమిది సెల్‌ఫోన్లు, నాలుగు బైక్ లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు.

సీజ్ చేసిన వాహనాల వేలం

పాలకొల్లు సెంట్రల్: వివిద మద్యం కేసుల్లో పట్టుబడి సీజ్ చేసిన ద్విచక్ర వాహనాలను వేలం పాట వేయనున్నట్లు ఎస్ఈబీ సీఐ ఎల్ చిరంజీవి శనివారం విలేకరులకు తెలిపారు. ఎస్ఈబి ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో ఈ నెల 31న ఉదయం 10 గంటలకు వేలం నిర్వహిస్తామన్నారు. ఈ వేలంలో పాల్గొనే వారు ఆధార్ కార్డు, పాన్‌కార్డులను తీసుకువచ్చి వేలంలో పాల్గొనాలన్నారు.

ఆర్టీసీ డ్రైవర్లు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి



రోడ్డు భద్రతా వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేయిస్తున్న సీఐలు

నరసాపురం: ఆర్టీసీ డ్రైవర్లు వ్యక్తిగత ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని నరసాపురం టౌన్, రూరల్ సీఐలు జి.శ్రీనివాస్‌యాదవ్, వి.సురేష్‌బాబు సూచించారు. ఆర్టీసీలో జరుగుతున్న రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం డిపోలో తొలిరోజు నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో వారు మాట్లాడారు. దురలవాట్లకు దూరంగా ఉంటే ఆరోగ్యం బాగుంటుందని చెప్పారు. అప్పుడు డ్రైవింగ్ సమయంలో ఎలాంటి పొరపాట్లు జరగవన్నారు. యాక్సిడెంట్స్ చేయకుండా విధులు నిర్వహించడం ఆర్టీసీ డ్రైవర్లు ఒక బాధ్యతగా తీసుకోవాలని చెప్పారు. డిపో మేనేజర్ ఎస్ సుబ్బన్న రెడ్డి మాట్లాడుతూ 7 రోజులుపాటు జరిగే ఈ ఉత్సవాల్లో ఆర్టీసీ సిబ్బందికి రోడ్డు భద్రతా అంశాలపై శిక్షణ ఇస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిపో మేనేజర్ ధనలక్ష్మి, వర్మ పాల్గొన్నారు.

వెంటనే గృహ నిర్మాణాలు ప్రారంభించాలి

యలమంచిలి: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం వెంటనే ప్రారంభించకపోతే ఆ పట్టాలను రద్దు చేసి కొత్త వారికి మంజూరుచేస్తామని గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారణాసి సుబ్రహ్మణ్య సిద్ధాంతి చెప్పారు. మేడపాడు గ్రామంలో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ ప్రగతిపై శనివారం ఆయన లబ్ధిదారులతో మాట్లాడారు. మాఘ మాసంలో మంచి ముహూర్తాలు ఉన్నాయని, ఇళ్ల నిర్మాణాలు వెంటనే ప్రారంభించాలన్నారు. ఒకవేళ ఇల్లు కట్టుకోలేని స్థితి ఉంటే కాంట్రాక్టర్‌ను మీమే మాట్లాడి ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం ఇచ్చే రూ1.80 లక్షలతోపాటు, బ్యాంకు నుంచి డ్వాక్రా గ్రూపు ద్వారా రూ.35 వేలు రుణం ఇప్పిస్తామన్నారు. లబ్ధిదారులు ముందుకు వచ్చి బ్యాంకు ఖాతా తీసుకుంటే ఇంటి నిర్మాణం ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ గుర్రాల వెంకట్రావు, ఎంపీటీసీ సభ్యురాలు డేగల సూర్యప్రభ, పంచాయతీ వార్డు సభ్యులు గాది వరదయ్య, బాలం రాంబాబు వైఎస్సార్ సీపీ నాయకులు అడబాల రామ్మోహనరావు, డేగల వెంకటేశ్వరరావు పంచాయతీరాజ్ ఏఈ వర్ధనపు శ్యాంబాబు, కార్యదర్శి మన్నే మాధురి, వీఆర్వో తోట శ్రీనివాసరావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ పులపర్తి సునీల్, గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్‌పెక్టర్ మత్తే బాబ్జి తదితరులు ఉన్నారు.



మేడపాడులో లబ్ధిదారులతో మాట్లాడుతున్న గృహ నిర్మాణ శాఖ ఈఈ వారణాసి సుబ్రహ్మణ్య సిద్ధాంతి



పెనుమదంలో ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న పెదపాటి పెద్దిరాజు

ఇళ్ల నిర్మాణాల పరిశీలన

పోడూరు: జగనన్న కాలనీల్లో పక్కా ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు అధికారులను ఆదేశించారు. పెనుమదం జగనన్న కాలనీని శనివారం ఆయన సందర్శించి లబ్ధిదారుల పక్కా ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న ఆర్థికప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధిదారులంతా త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరాజు వెంట వైఎస్సార్ సీపీ నాయకుడు అల్లు మురళి, ఎంపీడీఓ ఎం.బలరామరాజు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో మంచి జీవితం గడపాలి

నరసాపురం: సమాజంలో మంచి జీవితం గడుపుతూ ఆనందంగా ఉండాలని నరసాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వి.గౌరీశంకరరావు సూచించారు. శనివారం జడ్జి నరసాపురం సబ్‌జైలును ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్‌జైలు రికార్డులు పరిశీలించారు. అక్కడ ఖైదీలకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. వారికి అందిస్తున్న భోజనం, అల్పాహారం ఏవిధంగా అందిస్తున్నారన్న అంశాలను పరిశీలించారు. భోజనం నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఖైదీలతో మాట్లాడారు. ఆవేశంలోనో, నేర ప్రవృత్తితోనో నేరాలు చేస్తే జైలు జీవితం గడపాల్సి వస్తుందని, కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని అన్నారు. పద్ధతి మార్చుకోవాలని సూచించారు. బెయిల్ కోసం న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారికి, మండల న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఉచిత న్యాయవాదులు గన్నాబత్తుల శివాజీచక్రవర్తి, నారిన శ్రీనివాస్, సబ్‌జైలు సూపరింటెండెంట్ టి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



సబ్ జైల్లోని ఖైదీలతో మాట్లాడుతున్న జడ్జి గౌరీశంకరరావు

జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

నరసాపురం రూరల్: జాతీయ లోక్ అదాలత్‌ను వచ్చేనెల 11వ తేదీన నిర్వహిస్తామని, సివిల్, క్రిమినల్, రాజీకాదగిన కేసులు, మనోవర్తి, చెక్‌బౌన్స్, యాక్సిడెంట్, బ్యాంకు కేసుల కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని నరసాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి గౌరీశంకరరావు అన్నారు. శనివారం నరసాపురం మండలం సీతారామపురం సౌత్‌లో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయలోక్ అదాలత్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి ఈ సమాచారాన్ని అందరికీ చేరవేయాల్సిన బాధ్యత వలంటీర్లపై ఉందని, ఫలితంగా ఎక్కువ కేసులు రాజీకి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఒకటో అదనపు మొదటి తరగతి న్యాయమూర్తి కె.శ్రీనివాస్, ఏపీపీ షేక్ బడేమియా, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్, సర్పంచ్ దొండపాటి వెంకట్, న్యాయవాదులు గన్నాబత్తుల శివాజీ, నారిన శీనివాస్, రూరల్ సీఐ సురేష్‌బాబు, ఎస్సై వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు సెంట్రల్: రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఉషా లక్ష్మీకుమారి తెలిపారు. శనివారం కోర్టు ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఉషా లక్ష్మీకుమారి మాట్లాడుతూ ఫిబ్రవరి 11న కోర్టు ప్రాంగణంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జీవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సూర్యనారాయణునికి ప్రత్యేక పూజలు

పాలకొల్లు అర్బన్: పట్టణంలోని కోడిగట్టులో ఉన్న శ్రీ సంజ్ఞ పద్మినిఛాయ ఉషా సమేత సూర్యనారాయణస్వామి వారి కల్యాణోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కల్యాణ దంపతులను జెడ్పీ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కవురు శ్రీనివాస్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పట్టణ ప్రముఖుడు కలిదిండి వెంకట కృష్ణవర్మ–గీతా సౌమ్య దంపతులు, వైఎస్సార్ పీ పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి డీటీడీసీ బాబు, పార్టీ నాయకులు చినిమిల్లి గణపతిరావు, బండి రమేష్, అమలాపురం జ్యోతిబాలాజీ, మేడికొండ శ్రీనివాస చౌదరి పాల్గొన్నారు.



సూర్యనారాయణ స్వామిని దర్శించుకుంటున్న జెడ్పీ చైర్మన్కవురు శ్రీనివాస్

అగ్నిప్రమాద బాధితుల పరామర్శ...

మండలంలోని దగ్గులూరు గవరపేటరోడ్డులో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులను శనివారం జెడ్పీచైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కవురు శ్రీనివాస్ పరామర్శించారు. కుడిపూడి వీర్రాజుకి చెందిన తాటాకిల్లు అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. విషయం తెలుసుకున్న శ్రీనివాస్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి కొంత ఆర్థిక సహాయం చేశారు. గ్రామ సర్పంచ్ విశ్వనాథం కనకభద్రం, సప్పరపు కోటేశ్వరరావు, వీర బసవయ్య, విశ్వనాథం పేరయ్య, శలా విశ్వనాథం, మల్లికార్జునరావు, రావి సర్వేశ్వరరావు, కొడమంచిలి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఆపద్బంధు వలంటరీ బ్లడ్ బ్యాంక్ ప్రారంభం...

పాలకొల్లు బ్రాడీపేట బైపాస్‌రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆపద్బంధు వలంటరీ బ్లడ్ బ్యాంక్‌ను జెడ్పీచైర్మన్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఆయనతో పాటు రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.

1న ఎస్వీకేపీలో గ్రాడ్యుయేషన్ డే

పెనుగొండ: ఎస్వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్ రాజు అటానమస్ కళాశాలలో ఫిబ్రవరి 1న తొలి బ్యాచ్‌కు గ్రాడ్యుయేషన్ డేను ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీవీ అప్పారావు తెలిపారు. శనివారం కళాశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో బ్రోచర్లను పాలకవర్గ అధ్యక్షుడు పితాని సూర్యనారాయణ, సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ కేఆర్ రాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు. 2019లో అటానమస్ వచ్చిన అనంతరం తొలి డిగ్రీ, పీజీ బ్యాచ్‌లు పట్టాలు అందుకోనున్నట్లు తెలిపారు. అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటి వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి.జానకిరామ్ చేతుల మీదుగా బంగారు, రజత పతకాలు అందించనున్నట్లు తెలిపారు. ప్రత్యేక ఆహ్వానితులుగా మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు, ఆర్‌జేడీ డాక్టర్ సీహెచ్ కృష్ణ, మార్టేరు వరి పరిశోధన సంస్థ ఏడీఆర్ డాక్టర్ ఎం భారతీ లక్ష్మీలు హాజరవుతారన్నారు. సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ కె.రామచంద్రరాజు మాట్లాడుతూ అటానమస్ హోదాపొంది ఐదు సంవత్సరాలు కావస్తుందని, మరో ఐదు సంవత్సరాల్లో డీమ్డ్ యూనివర్శిటీ హోదా పొందే అవకాశాలు ఉన్నాయన్నారు. సమావేశంలో కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు పితాని సూర్యనారాయణ, ఉద్దగిరి లవకుమార్, తాడి నాగిరెడ్డి, సుబ్రహ్మణ్యం రాజు, నూలి లక్ష్మణ్, డాక్టర్ దుర్గా ప్రసాద్, జి. శ్రీధర్‌లు పాల్గొన్నారు.



పెనుగొండ ఎస్వీకేపీలో వివరాలు వెల్లడిస్తున్న ప్రిన్సిపాల్, సెక్రటరీ కరస్పాండెంట్

పెనుగొండ అభివృద్ధికి కృషి

పెనుగొండ: పెనుగొండ అభివృద్ధికి మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఎంతో కృషి చేస్తున్నారని ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద) అన్నారు. శనివారం పెనుగొండలో పెద్ద వంతెన మెట్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తాడి సుబ్బిరెడ్డి, పంచాయతీ సభ్యుడు వెలగల శ్రీనివాసరెడ్డి, పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు తిక్కిరెడ్డి పవన్‌కుమార్, పార్టీ నాయకులు పలివెల శ్రీను, మెరిపే వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వాలీబాల్ క్రీడాకారులకు అభినందన

యలమంచిలి: స్థానిక తాళ్లూరి నారాయణస్వామి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న మల్లుల సునీల్‌కుమార్ వాలీబాల్‌లో నేషనల్స్ ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చింతా చిట్టిబాబు చెప్పారు. ఇటీవల కర్నూలులో రాష్ట్ర స్థాయిలో జరిగిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్–17 పోటీలలో సునీల్‌కుమార్ ఉత్తమ ప్రతిభ కనపరచడంతో నేషనల్స్‌కు ఎంపికయ్యారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా సునీల్‌కుమార్‌తోపాటు అతనికి శిక్షణ ఇచ్చిన పీఈటీ యాండ్ర సత్యనారాయణను జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్, ఎంపీపీ రావూరి వెంకటరమణ, సర్పంచ్ బర్రె మేరీ, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ గుబ్బల మాధవి అభినందించారు.



సునీల్‌కుమార్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కొడమంచిలిలో..

పెనుగొండ: కొడమంచిలికి చెందిన క్రీడాకారుడు, 10వ తరగతి విద్యార్థి కోట రిషి మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ అన్నారు. కర్నూల్‌లో జరిగిన అండర్ 17 రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో జిల్లా జట్టు ద్వితీయ స్థానం సాధించడానికి కారకుడైన రిషికి ప్రభుత్వం అందించిన సిల్వర్ మెడల్, ధ్రువీకరణ పత్రాలను అందించి అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దొమ్మేటి రాంబాబు, ఎస్ఎంసీ బొరుసు రాంబాబు, డ్రిల్ మాస్టర్ చిరంజీవి, టీఎన్‌డీ చంద్రశేఖర్ పాల్గొన్నారు.